


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 02 మే 2025

పేజీలు 8


- మహానంది మండలంలో గాలి,వాన భీభత్సం
- గాజులపల్లి,బసాపురంలలో వడగండ్ల వర్షం
- నేలకొరిగిన చెట్లు-తప్పిన పెను ప్రమాదం
- పంట నష్టపోయిన రైతన్న



అంగళ్ళల్లో నుంచి నీటిని బయటకు తోడి పోసుకుంటున్న దుకాణాదారులు

## అకాల వర్షంతో

# గందరగోళం..

మహానంది, మేజర్ న్యూస్ : మహానంది మండలంలో గాలీ,వాన భీభత్సం రేపుతూ వడ గండ్ల వర్షం కురిసింది. గురువారం సాయంత్రం మహానంది మండలంలో

మిగతా 2లో



ఇంటిపై నేలవాలిన భారీ వృక్షం



గాజులపల్లి గ్రామంలో కురుస్తున్న వర్షం

# నల్లమలలో పెద్దపులి మృతి

- అనారోగ్యం కారణంగానే పెద్దపులి మృతి చెందింది..డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా
- ఆలస్యంగా పెద్దపులి మృతదేహాన్ని గుర్తించిన అటవీశాఖ అధికారులు
- పెద్దపులి మృతి పై పలు అనుమానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా నల్లమలలోని ఆత్మకూరు అటవీ డివిజన్ గుమ్మడాపురం బీట్‌లో పెద్దపులి అనుమానస్పందగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి మండల సింగరాజు పల్లి గ్రామ సమీపంలోని గంగిరేవు చెరువు ప్రాంత పెద్దగుమ్మడాపురం బీట్‌లో పెద్దపులి మృతి

మిగతా 2లో



పెద్దపులి మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న దృశ్యం

# హత్య కేసులో ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష



ముద్దాయిలతో పోలీసులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** 2016 మే 15వ తేదిన డోన్ రైల్వేస్టేషన్ సమీపంలో గత మురికి కాల్వ వద్ద మండల పరిధిలోని ఎస్.గుండాల గ్రామానికి చెందిన బోయ గుడిమిరాళ్ళ కౌలుట్లను పాతకక్ష్య లను మనస్సులో పెట్టుకొని తలపై బండ రాయితో విచక్షణ రహితంగా కొట్టి హత్యచేసి కాలువలో పడవేసి న ఘటనలో, మృతుడి కుమారుడు బోయ గుడిమిరాళ్ళ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా గురువారం ముద్దాయిలైనటువంటి మండల పరిధిలోని కోట్రాయి గ్రామానికి చెందిన మాదిగ నగేష్, గుమ్మకొండ గ్రామానికి చెందిన హరిజన నాయకంటి బాలమద్ది అలియాస్ కంకర బాల మద్ది అనే ఇద్దరికి యావజ్జీవ కారాగార శిక్షను విధించినట్లు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది తీర్పును ఇచ్చారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లాలో మే4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ యుజీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలన్నీ కర్నూలు నగరం లోనే ఉన్నాయన్నారు. పరీక్షకు మొత్తం

మిగతా 2లో

## కూటమి పాలకులు రాష్ట్రాన్ని

# అప్పుల ఆంధ్రగా మార్చేస్తున్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి బుట్టా రేణుకా

- వైకాపాకు కార్యకర్తలే అండ..దండ
- అమలుకాని హామీల పై ప్రజల్లో ఎండగట్టండి
- కలిసి ముందుకెళ్దాం..2029లో జగనన్నను సీఎం చేసుకుందాం
- ఎమ్మిగనూరులో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన జిల్లా అధ్యక్షుడు ఎస్.వి మోహన్‌రెడ్డి, తెర్నేకల్ సురేంద్ర, మాజీ ఎంపి బుట్టా రేణుకా
- బుట్టా కోటలో నమ్మకద్రోహులున్నారు..ఎర్రకోట వ్యాఖ్యాలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రాన్ని 11 నెలల్లో రూ.1.45 కోట్ల అప్పుల పాలు చేసి ప్రజా సంక్షేమం విస్మరించిన కూటమి పాలకులు ఏపి అంటే అమరావతి, పోలవరం అనే ఏటిఎం తెరుచుకుని అక్రమ సంపాదనకు దారులు వేసుకున్నారని వైకాపా జిల్లా అద్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తెర్నకల్ సురేంద్రరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక లు కూలమి పాలనపై నిప్పులు చెరిగారు. గురువారం పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ నందు కార్యకర్తల

మిగతా 2లో

## జాతీయ రహదారి 340 సి లో

# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి 340 సి లో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్ హెచ్ 340సి పిడిని ఆదేశించారు. గురువారం నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్హెచ్ 340 సి నేషనల్ హైవే రోడ్డు విస్తరణ

మిగతా 2లో



సూర్య www.suryaa.com శుక్రవారం | 02 మే 2025

# మహానంది మండలంలో గాలీ, వానా భీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

భీకర ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. గాజులపల్లి, బసాపురం గ్రామాలలో అరగంట సేపు వడగండ్లతో కురిసిన వర్షం భీభత్సవం సృష్టించింది. రోడ్లన్ని జలమయమై దుకాణాలలోకి, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్ళల్లోకి వర్షపు నీరు చేరింది. దీంతో ప్రజా జీవనం అస్థవ్యస్థమైంది. అలాగే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతన్న ఆరుగాలం కష్టించి పండించిన పంట అంతా ఒక్క గాలి, వానకు నేలమట్టమయ్యాయని రైతన్న వాపోయారు. మామిడి, అరిటి, బొప్పాయి, చీని, నిమ్మ తోటలలో గాలికి పంట నేలవాలడంతో రైతన్న తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే గిట్టుబాటు ధరలేక నష్టపోతుంటే ప్రకృతి విళయతాండవం చేస్తూ రైతన్నను మరింత కష్టాల్లోకి నెట్టిందని రైతులు వాపోతున్నారు. గాజులపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండటంతో వర్షపు నీరు అంగళ్ళల్లోకి చేరి దుకాణాదారులు నష్టపోయామని, డ్రైనేజీ వ్యవస్థను బాగుపరచాలని దుకాణాదారులు కోరుతున్నారు. గాజులపల్లి గ్రామంలోని ఎరుకలి సుధాకర్ ఇంటిపై భారీ వృక్షం నేలవాలింది. అయితే ఏలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# నల్లమలలో పెద్దపులి మృతి

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న డిప్యూటి డైరెక్టర్ సాయిబాబా

చెందినట్లు అటవీ శాఖ అధికా రులు ఆలస్యంగా పసిగట్టారు. నల్లమల అడవి అంటేనే పెద్ద పులులకు సహాజ ఆవాస కేంద్రం. నల్లమ ల అటవీ ప్రాంతంలో పెద్దపులి అనుమాన స్పద స్థితిలో మృతి చెంది ఉంది. అయితే దాదాపు 30 రోజులు కావస్తున్న అటవీ శాఖ అధికారులు గుర్తించకపోవడం ఏమిటని, పెద్దపులి మృతిపై పలు అను మానాలు వ్యక్త మవుతున్నాయి. నిరంతరం అటవీ ప్రాంతలో పహరా కాస్తు అటడివినంతా జల్లెపడుతు తిరిగే అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పెద్దపుల్లి గ్రామా సమీప అటవీ ప్రాంతంలో మృతి చెందితే ఎందుకు గుర్తించలేక పోయారో వారికే తెలియాలి. అటవీ ప్రాంతంలో అడుగు పెట్టాలంటే అనుమతి కావాలంటూ సవా లక్షా ఆంక్షలు పెడుతూ అటవీ ప్రాంతంలో రాత్రింబవళ్లు తిరుగుతున్న అధికారులకు పెద్దపులి మృతదేహం ఎందుకు కనిపించడం లే దోమరి. ఊరి బయట, ఆరుబయట సేద తీర్చుకుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు నటిస్తున్నారో ఏమో మరి అంటూ గ్రామస్తులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బుధవారం పాత్రికేయుల సమావేశంలో డిప్యూటి డైరెక్టర్ సాయిబాబా మాట్లాడుతూ పెద్దపులి అనారోగ్యం కారణంగా లేక సహజంగానే మృతి చెంది ఉండవచ్చు న్నారు. వేటగాళ్లు, ఉచ్చులకు సంబంధించి ఎలాంటి అనవాళ్లు పెద్దపులి మృతి చెందిన ప్రాంతంలో కనిపించలేదని పోస్టుమార్టం నివేదిక తర్వాత ఎన్‌టిసిఎ కారణాలను వెళ్లడిస్తుందని అన్నారు. ఇదిలా ఉంటే పెద్దపులి మృతికి సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారనే అనుమనాలు లేకపోలేదు. ఇదిలా ఉంటే పెద్దపుల్లి మృతి చెందిన అటవీ ప్రాంతంలో మేకలు మేపుకుంటు నివాస ముంటున్న చెంచుల గుడిసెలను ఎవ్వరు లేని సమయంలో అటవీ శాఖ సిబ్బంది దగ్ధం చేశారు. ఈ విషయాన్ని నల్లమల చెంచెచులు అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం..

**మాజీ శాసనసభ్యురాలు కోట్ల సుజాతమ్మ**



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపి బైరెడ్డి శబరీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా, శుద్ధమైన మినరల్ నీటిని ప్రజలకు అందుబాటులో తీసుకు రావడం హర్షణీయమనీ డోన్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యురాలు కోట్ల సుజాతమ్మ అన్నారు. పట్టణంలోని కూరగాలయ మార్కెట్ దగ్గర ఆంధ్రా ఆర్గానిక్స్ లిమిటెడ్ నిర్వహణలో డోన్ శాసన సభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మౌళిక సదుపాయాల అభివృద్ధికి చూపిన శ్రద్ధతో, పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో భాగంగా గురువారం నంద్యాల జిల్లా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, డోన్ మాజీ శాసనసభ్యురాలు కోట్ల సుజాతమ్మల చేతుల మీదుగా ప్రారంబించారు. ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు,స్థానిక నాయకులు,అధికారులతోపాటు డోన్ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు

**జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావుయాదవ్**



**డోన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చరిత్రాత్మకం అని, అందుకు ఆదేశాలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ 75 కోట్లకు పైగా ఉన్న బీసి వర్గాల చిరకాల డిమాండ్‌ను కేంద్రం గౌరవించడంపై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాజ్యసభ సభ్యులు జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం ఆర్.కృష్ణయ్యను కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాంబాబు, జిల్లా కార్యదర్శి పిజి.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

# కూటమి పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)



ఆత్మీయ సమ్మేళనంకు హజరు అయిన వైకాపా శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌వి, ఎర్రకోట

ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి సమయంలో రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మంచి ఆరోగ్యాన్ని అందిస్తూ , ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాలు అనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు పరచిన జగన్ ఎక్కడ 11 నెలలుగా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు పరచిని 40 ఏళ్ల రాజకీయ నాయకుడు చంద్రబాబుకు పోలికలా.. ప్రజలకు అందించిన హామీలు నెరవేర్చకుండ కూటమి పాలకులు జనాలను మభ్య పెట్టడానికి నెలకో కూని రాగం తీయ్యడం, జగనన్నపై నిందలు వెయ్యడంతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందనుకుంటారు అని దుయ్యబట్టారు. గుంటూరు, విజయవాడ అభివృద్ధి అయితే తన పార్టీ వారిని కుబేరులగా చెసుకునే పనిలలో పడ్డారని ఎద్దేవ చేశారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతా అభివృద్ది మాటను మరిచారని విమర్శించారు. కూట మి పాలకులు సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేసిన విదానాలను వివరిస్తూ ప్రజల్లో వైకాపా శ్రేణులు మమేకం అయి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. జగనన్న 2029లో మరోమారు ముఖ్యమంత్రిగా చూడటానికి ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుడిలా పయనించాల్సి ఉంటుందన్నారు. మీ అందరికి జగనన్న బరోసా ఇస్తున్నారు కావున మేమంతా మీకు ఏ ఆపద వచ్చిన వెన్నంటి ఉంటాం అని హామీని వేదికగా అందిస్తుం అన్నారు. ఇక ఎమ్మిగనూరులో బుట్టా కుటుంబం, ఎర్రకోట కుటుంబం వేరుకాదని రానున్న ఎన్నికల్లో ఎవరికి జగనన్న సీటు కేటాయించినా కలిసికట్టుగా అభ్యర్ధిని గెలిపించుకునుటకు ముందుంటాం అంటూ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి పేర్కోన్నారు. ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పార్టీలో రెండు కుటంబాల మధ్య విభేదాలు సృష్టించే భూ కబ్జాదారులు, కుటుంబ పెద్దల ద్వార నమ్మ దరిచేర్చుకున్న ఎర్రకోట కుటుంబంపై విషం చిమ్మె కోవర్టులు బుట్టా కోటరిలో చేరి రెండు కుటుంబాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని బుట్టా కుటుంబంకు తెలిసి వచ్చెలా అర్థం చేసుకోండి అంటూ నిజాలు నిట్టుర్పుగానే ఉంటాయనే సాంకేతాలు సభవేదికగా అందించారు. ఆయన వాఖ్యలకు పార్టీ శ్రేణులు ఆ ద్రోహులు ఎవరని గుసగుసలు ఆడుకోవడం వైకాపా ఆత్మీయ సమ్మెళనంలో కొసమెరుపు.. అయితే ఈ కోటరి నాయకులు ఎవరన్నది సభవేదికపై ఉన్నవారి నోట్లో ఎలక్కాయ పడినట్లు అయ్యింది అనే చెప్పవచ్చు.. ఈ సభావేదికగా ఎర్రకోట వారసుడిగా మాజీ ఎమ్మెల్యే మనవడు ఎర్రకోట రాజీవ్‌రెడ్డిని రాజకీయాల్లోకి అరంగ్రేటం చెయ్యడం జరిగిపోయిందనే చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో వై రుద్రగౌడు, బిఆర్ బసిరెడ్డి, బుట్టా నీలకంతప్ప, బుట్టా ప్రతుల్, కెవిస్ రఘు, మండల నాయకులు , వైకాపా వివిద విభాగాల అద్యక్షులు పాల్గొన్నారు.

**లింకు డాక్యుమెంట్లు పోయినవి**

మా కక్షిదారురాలు శ్రీకృష్ణ జ్యోతిక D/O Late శ్రీకృష్ణ రాజకుమార్ H.NO : 78/8-ఎ-8/1ఎ న్యూ క్రిష్ణానగర్ కర్నూలు. డాక్యుమెంట్ 35772/2024లకు సంబంధించి కర్నూలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రిజిస్టర్ కాబడిన పై డాక్యుమెంట్ యొక్క లింకు డాక్యుమెంట్లు నెంబర్ 333/2013, 5825/2021లు తేదీ 17-04-2025న కర్నూలు ఎస్‌బిఐ సర్కిల్ జిరాక్స్ సెంటర్ నుండి కొండారెడ్డి బురుజు వద్దనున్న పాస్‌పోర్టు ఆఫీస్‌కు వెళ్లి చూసుకోగా డాక్యుమెంట్లు దారిలో ఎక్కడో పడిపోయాయి. ఎవరికైనా ఈ డాక్యుమెంట్లు దొరికిన యడలసెల్ నంబరు **8919611881, 6302530306** లకు తెలియజేయగలరు.

పవన్ ప్రసాద్ రాజు, అడ్వకేట్, కర్నూలు.

# స్మశానానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించండి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని హిందూ స్మశాన వాటికలో సమధులు నిర్మించడంతో తదపరి మృతదేహాలకు అంత్యక్రియలు చేయడానికి స్థలం తక్కువగా వస్తుందని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమగ్ర సర్వే చేసి అక్కడే ఐదు ఎకరాల స్థలాన్ని హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ డోన్ మండల తహశిల్దార్ నాగమణికి గురువారం వినతిపత్రం సమర్పించారు.మాట్లాడుతూ ప్రస్తుతం డోన్ పట్టణ జనాభ 80వేలకు పైగా ఉందని, ఇప్పుడు ఉన్న హిందూ స్మశాన వాటికలో మృతదేహాలను పూడ్చేందుకు స్థలం తక్కువగా ఉందని, కావున మరో ఐదు ఎకరాలు అక్కడే స్థలాన్ని కేటాయించే విధంగా జిల్లా ఉన్నతాధికారులకు ప్రజల ఇబ్బందులను తెలియపరచి చర్యలు తీసుకోవాలని కోరారు.

# జాతీయ రహదారి 340 సీ లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులనుకలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి ఎల్లమ్మ దేవాలయం, మిలిటరీ కాలనీ, గార్గేయపురం చెరువు వద్ద పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. భూసేకరణ పూర్తి చేసి స్వాధీనం చేసి, నెల రోజులైనా ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ ఎన్ హెచ్ అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఎన్ హెచ్ 340 ఆపరేషనల్ మెయింటెనెన్స్ సెంటర్ లో నిర్వహిస్తున్న సీసీ కెమెరాల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ రహదారుల్లో వాహనాల కదలికలు, ప్రమాదాలు జరిగినపుడు సీసీ కెమెరాల పనితీరు తదితర విషయాలను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో ఎన్ హెచ్ 340 సి పిడి పద్మజ, ఎన్ హెచ్ ఆర్ అండ్ బి ఈఈ శంకర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మండల తహసీల్దార్ రమేష్ బాబు, నేషనల్ హై వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యా హ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష జరుగుతుం దని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1- 30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు. ప్రతి 4 కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని, ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే సెంటర్ అబ్జర్వర్ ను కూడా నియమించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ లకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహసీల్దార్లు, పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సు లు తగినన్ని ఏర్పాటు చేయాలని, ట్రిబుల్ ఐటీ డీఎం సెంటరు కు సంబంధించి పైకి వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసి వేసేలాచర్యలు తీసుకోవాలనికలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి వసతి, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డి.ఎస్.పి బాబు ప్రసాద్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, నోడల్ ఆఫీసర్ (కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్) పాయల్ ప్రియదర్శిని, డీఈవో శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సాగు విస్తీర్ణం పెంచాలి

– జిల్లా వ్యవసాయాధికారిణి పిఎల్ వరలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి

కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ : రైతులందరితో ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించేలా చేసి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రకృతి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా వ్యవసాయాధికారిణి పిఎల్ వరలక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలిపారు. గురువారం నగరంలోని మద్దూర్ నగర్‌లో ప్రకృతి వ్యవసాయ సమావేశపు హాల్‌లో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించే విధంగా చూడాలన్నారు. నేలను సారవంతం చేసేందుకు ఘనజీవామృతం, ద్రవజీవామృతంలతో పాటు నవధాన్యాలను వేసుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలను సాగు చేసి పండించిన ఆహారం తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండ, దీర్ఘకాలం పర్యావరణం దెబ్బతినకుండ, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రకృతి, పర్యావరణాన్ని, ప్రజా ఆరోగ్యానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ రాజేశ్వర్, అడిషనల్ డిపిఎం సలాం, ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, డిపిఎంయు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

– పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య



జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. గురువారం మండల పరిధిలోని 80-బన్నూరు గ్రామంలో ఎంపీడీవో గోపీ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు వారికి పంపిణీ చేయడంతో వారి ముఖాలలో గొప్ప ఆనందాన్ని చూస్తున్నామని, ప్రతి అవ్వ, తాతకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ అందజేయడంతో వారిలో సంతోషాలు విరజిల్లేలా చేయడం ఆనందకర విషయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నంత వరకు ప్రజల ముఖాలలో చిరునవ్వుతో కూడిన ఆనందం ఉంటుందని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం నిత్యం పరితపించే, ప్రజలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, భవిష్యత్తు తరాల ఆర్థిక అభివృద్ధి కోసం బాటలు వేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, బీసీ కమిటీ ఛైర్మన్ పరమేశ్వరరెడ్డి, అశోక్‌రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, శేఖర్‌గౌడ్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ రవికాంత్, సుధాకర్, రవి యాదవ్, లక్ష్మన్న గౌడ్, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, హుసేనయ్య, సలాం, మాజీ సర్పంచ్ నాగరత్నం, స్వాములు, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, పీఆర్ఏఈ బషీర్ అహమ్మద్, ఏపీవో రేష్మ, ఏపీఎం అంబమ్మ, ఏఈ నాగేంద్ర,సీసీ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలారెడ్డి నోరు అదుపులో పెట్టుకో..!

– ప్రధాని మోడీకి షర్మిలారెడ్డి క్షమాపణ చెప్పాలి

– బిజెపి అధికార ప్రతినిధి పిటి సాయిప్రదీప్



మాట్లాడుతున్న బిజెపి అధికార ప్రతినిధి సాయిప్రదీప్

కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్రమోడీని, బిజెపి పార్టీని కించపరుస్తూ ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మాట్లాడ దం మంచిది కాదని, షర్మిలారెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బిజెపి అధికార ప్రతినిధి పిటి సాయి ప్రదీప్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఈ దేశానికి అంతర్గత టెర్రరిస్టు ప్రధాని మోడీ, బిజెపి పార్టీ అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రపంచ దేశాలు నచ్చిన మెచ్చిన ఏకైక వ్యక్తి ప్రధాని మోడీ అని అలాంటి వ్యక్తిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఉగ్రవాదిని దేశంలోని ప్రతి పౌరుడు ఖండిస్తుంటే షర్మిలారెడ్డి మాత్రం ఉగ్రవాదులకు మద్దతు తెలుపుతున్నట్లు అనుమా నంగా ఉందన్నారు. వెంటనే షర్మిలారెడ్డిపై దేశద్రోహి కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ పౌరులందరు ఉగ్రవాదుల దాడిని వ్యతిరేకిస్తూ ప్రధాని మోడీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారని తెలియజేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

-కమీషనర్ రవీంద్రబాబు



మురుగు కాలువలను పరిశీలిస్తున్న కమీషనర్

కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ : నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అవి లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత అని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన కొత్తపేటలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలను పరిశీలించారు. అంతకన్నా ముందు ఓల్డ్ కంట్రోల్ రూమ్, పెద్దపడఖాన, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో మొత్తం రూ.44.47కోట్లతో 330రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అందులో కొన్ని పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ పనులన్నీ పక్కా నాణ్యత ప్రమాణాలతో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈ గంగాధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బన్నాల్ క్లాసెస్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి





ఆర్ఐఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా అడ్మిషన్లు చేసు కుంటున్న బన్నాల్ క్లాసెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని టౌన్ మోడల్ కళాశాల ఆవరణలో ఆర్ఐఓ గురువయ్య శెట్టికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నీట్, జెఈఈ మెయిన్స్ అకాడమీ అని అక్రమ అడ్మిషన్లు చేసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న బన్నాల్ క్లాసెస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అస్లాంబాష తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పారితోషికం



గడివేముల మేజర్ న్యూస్ : : ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సామాజిక వర్గానికి చెంది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థు లకు ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పారితోషకం బహుమతులు అందజేస్తున్నారని కురువ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె పాపారాయుడు తెలి పారు. ఈ అకాడమిక్ సంవత్సరము (2024-2025) నం దు పదవ తరగతి, ఇంటర్మీడియట్ రెండు సంవత్సరముల పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం వారు ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం పలుకుతున్నట్లు వారు తెలిపారు. 10వ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు 500 కు పైగా, ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు 550 పైన అలాగే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరముల ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు 850 మార్కులు ,ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 900 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిభా పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోను, అలాగే కులం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని ఈనెల 5వ తేదీ లోపల 9440756199:: 9032741194:: ఈ వాట్సాప్ నెంబర్లకు పంపగలరని అయిన తెలిపారు. మెరిట్ సాధించే విద్యార్థులకు ఇలాంటి ప్రతిభ పురస్కారాలు అందజేయడంతో విద్యార్థులలో ఉత్సాహం కలిగి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారని ఆయన తెలిపారు. ఈ ప్రతిభా పురస్కారాలు, పారితోషకాలు అర్హులైన విద్యార్థులకు అందజేయుటకు అందరికీ ఆమోదయోగ్యమైన ఒక తేదీ ఖరారు చేసి ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తారని ఆయన తెలిపారు.

# టిడిపి ప్రభుత్వంలోనే అవ్వ తాతలకు ఆనందం



దేవనకొండ మేజర్ న్యూస్ : నాటికి నేటికి అవ్వ తాతల ఆనందం టిడిపి ప్రభుత్వంలోనే చూస్తున్నామని టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ వీరభద్ర గౌడ అన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో యంపిడిఒతో కలిసి వృద్ధులకు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులు మహేశ్ కుటుంబ సభ్యుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధులను దృష్టిలో ఉంచుకొని నాడు ఒకే దఫాలో 2 వేలు పించను చేయడం జరిగింది.అయితే వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు పెంచారు.కానీ నేడు అదే టిడిపి ప్రభుత్వం మరోసారి ఒకే దఫాలో 4వేలకు పెంచి వికలాంగులకు 6వేలు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గిరి మల్లేశ్ గౌడ, బడిగింజల రంగన్న,దేవరబండ సుభాన్,ఆకుల వీరేశ్,వెంకటస్వామి గౌడ్,బుర్రకుంట బజారి,కప్పట్రాళ్ల మల్లికార్జున,వెలమకూరు భాస్కర్,యాగేశ్వరావు,చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ప్యాపిలి సిఐ, ఎస్సై

ప్యాపిలి, మేజర్‌న్యూస్: నేటి యువతరం కేవలం చదువులోనే కాకుండా క్రీడలలో కూడా నైపుణ్యం ప్రదర్శించాలని, క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడుతాయని ప్యాపిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి అన్నారు. ప్యాపిలి ఫ్రెండ్స్ క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్‌ను గురువారం ప్యాపిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ మధుసూదన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ టోర్నమెంట్ నందు విజేతలుగా నిలిచిన జట్లకు ప్యాపిలి ఫ్రెండ్స్ వారు మొదటి బహుమతి రూ.25వేలు, ఆది మొబైల్స్ వారు రెండవ బహుమతి రూ.15వేలు, మధునాయుడు మూడవ బహుమతి రూ.10వేలు, మున్నాఫ్ కెఎంసి కంప్యూటర్స్, మొబైల్స్(అనంతపురం) వారు తరపున నాల్గవ బహుమతి రూ.7వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వెంకటేశ్వర్లరెడ్డి, వెంకటరాముడు, మధు, లోకేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ముస్లిం ఆడపిల్ల పెళ్ళికి స్ఫూర్తి సాయం





డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉంగరానిగుండ్ల గ్రామాని కి చెందిన ఓ పేదింటి ముస్లిం ఆడపిల్ల పెళ్ళికి సాయం కావాలని వధువు తల్లిదండ్రులు స్ఫూర్తి సేవా సమితిని సాయం కోరగా స్పందించిన సభ్యులు దాతల సహకారంతో రూ.5వేల నగదు, రెండు ప్యాకెట్ల బియ్యం, రెండు పట్టు చీరెలను గురువారం స్ఫూర్తి సేవా సమితి కార్యాలయంలో వధువు కుటుంబ సభ్యులకు అందించారు. పెళ్ళికి సాయాలని కోరిన వెంటనే సాయం అందించిన స్ఫూర్తి దాతలకు, సేకరించిన సభ్యులకు వధువు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు స్ఫూర్తి మధు, సభ్యులు భాస్కర్, వైద్య పాలీక్లినిక్ ప్రవీణ్, మోహన్‌రెడ్డి, నారాయణస్వామి, వాల్మీకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఘనంగా 139వ మే డే దినోత్సవ వేడుకలు

**మేడేను ప్రతి ఒక్క కార్మికుడు పండగల జరుపుకోవాలన్నారు. 8 గంటల పని కోసం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించారు. రాబోవు రోజుల్లో కార్మికులు కర్షకులు ఏకమై కార్మికుల సమస్యల కోసం పోరాటాలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై ఎన్నో పనులు బరాయిస్తూ కొత్త చట్టాలు తెస్తూ కార్మికులకు వేతనాలు పెంచకుండా కార్మిక సమస్యలు పట్టించుకోకుండా కార్మికులపై భారాలు వేస్తున్నారని, కార్మికులందరూ ఏకమై సమస్యల కోసం పోరాటాలు చేయాలి.**




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** 139వ మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను ఏఐటియుసి అనుబంధ సంఘాలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి స్థూపాల దగ్గర ఏఐటియుసి నాయకులు జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా ఏఐటియుసి కర్యాలయం వద్ద స్థూపానికి సీనియర్ నాయకుడు హరిప్రసాద్, పాతబస్టాండ్ ఆటో యూనియన్ స్థూపం దగ్గర అంగన్‌వాడి వర్కర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ, జి.నాగమద్దయ్య, చిన్న వ్యాపారస్తుల సంఘం స్థూపం దగ్గర అంగన్‌వాడి వర్కర్స్ టీచర్ వరలక్ష్మి, బస్టాండ్, కూరగాయల మార్కెట్ హమాలీ స్థూపం దగ్గర ఆటో వర్కర్ యూనియన్ సీనియర్ నాయకుడు హరిప్రసాద్, కొత్తబస్టాండ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం స్థూపం దగ్గర ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి.మాధవస్వామి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.గిరి, అంగన్‌వాడి టీచర్లు ఈదమ్మ, హెప్సిబా, ఏఐటియుసి సీనియర్ నాయకులు కోకిల నాగరాజు, అనీల్, చిన్నమాదులు, రామాంజినేయులు, కేశాలు, సుధాకర్, రాము, మక్బుల్, రాఘవేంద్ర, కరుణాకర్, లక్ష్మన్నగౌడ్, భాష, వెల్దుర్తి ఆటో స్టాండ్, లద్దగిరి, రత్నపల్లె, పుల్లగుమ్మి, బోయినపల్లి, నర్సాపురం, చెరుకులపాడు, క్రిష్ణగిరి, బొమ్మిరెడ్డిపల్లె, ఆయా స్టాండ్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.



**గడివేముల మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గడివేములో గురువారం నాడు సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నాయకులు నరసింహ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులతో కొత్త బస్టాండ్ సర్కిల్లో జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గడివేముల మండలంలో మే డేను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమని ఆయన అన్నారు. అలాగే ఆటో యూనియన్ నాయకులు సోమన్న రాజు గోకర్స హుస్సేన్నా లాలు చంద్ర ఆశా వర్కర్స్ చెన్నమ్మ ఆశాభి బుక్ కీపర్స్ రామ్ మద్దిలేటి గోపి వెంకటేశ్వర్లు ఆటోకార్మికులుపంచాయతీకార్మికులు,హమారీకార్మికులు పాల్గొన్నారు.




**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో 139వ మేడే ఉత్సవాలు ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్‌లు ఏఐటీయుసీ జెండాను ఆవిష్కరించారు. ఏఐటీయుసీ మండల శాఖ కార్యదర్శి మాబుసాబ్, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, మే 1న 1886లో చికాగాలో ఆవిర్భావించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు, ఏఐకెఎస్, అబ్దుల్, హనీఫ్, లక్ష్మన్న, కాశీం, శీనప్ప, కుబేర్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

**సీఐటీయు ఆధ్వర్యంలో....** మంత్రాలయం మండల కేంద్రంలో సీఐటీయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడేను పురస్కరించుకొని సీపీఎం నాయకులు జయరాజు, సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. అంగన్వాడి టీచర్లు హనుమంతమ్మ, సునీత, కవిత, స్వప్న, జానికమ్మ, అంగన్వాడి హెల్పర్లు నిర్మల, లక్ష్మి, ఆశా వర్కర్లు రత్నమ్మ, శైలజ, రామలక్ష్మి, సీఐటీయు నాయకులు రమేష్, ఆంధ్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల పట్టణంలో ఘనంగా మేడే వేడుకలను గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు సుధాకర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహించే మేడేను ఘనంగా జరుపుకోవడం సంతోషమని అన్నారు. 1986లో చికాగో నగరంలో 8 గంటలపని విధానం కోసం ఆ నాడు కార్మికులు వీరోచిత పోరాటంలో బలైన కార్మికుల స్ఫూర్తితో 139వ మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులకు ఉన్న 44 చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు ప్రశ్నించే హక్కులేకుండా గొంతు నొక్కడం జరిగిందని అన్నారు. కోట్లాది మంది కార్మికులకు ఇప్పటికీ జాబ్ సెక్యూరిటీ లేదని అన్నారు. వారి సంక్షేమం పట్ల ఏమాత్రం పట్టించుకోలేదని, బడా కార్పోరేటర్లకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చుకుంటూ వారి అభివృద్ధి దేశ అభివృద్ధిగా గర్వపడుతున్నారని అన్నారు. దేశంలో బ్రతికే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఫలాలు పొందాలని, ఆ రకమైన సంక్షేమ ఫలాలు పొందేందుకు మేడే స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు వడ్డె సుబ్బరాయుడు, ఓబులేసు, త్యాగరాజు, వెంకటేష్, ఆటో కార్మికులు, అంగన్‌వాడీ, స్వచ్ఛభారత్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రమజీవుల అసంఘటిత శక్తికి ప్రతీకైన మే డే వేడుకలను కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. బుధవారం మే డేను పురస్కరించుకొని కార్మిక సంఘాల నాయకులు ఆయా కార్యాలయాల వద్ద జెండాను ఎగురవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు ఎం. రమేష్‌బాబు, ఇస్మాయిల్, ప్రతాప్‌లు మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, దేశంలో కార్మికులకు వ్యతిరేకంగా కోడ్‌లను అమలు చేస్తున్నారని వాటిని వ్యతిరేకంగ ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు చాంద్‌బాష, లల్లు, బీసన్న, అతావుల్లా, అహ్మద్ హుశేన్, ఓబులేసు, నాగన్న, రాజశేఖర్, ముర్తుజాబి, జ్యోతి, ఏసేపు, పుల్లయ్య పాల్గొన్నారు.

## మే డే 139వ దినోత్సవ వేడుకలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే 139వ దినోత్సవ వేడుకలను పట్టణంలోని తొమ్మిది సెంటర్లలో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, సిపిఎం పార్టీ వెలుగోడు శాఖ కార్యదర్శి మహమ్మద్‌రఫి, సిఐటియు మండల అధ్యక్షులు నాగ మోహన్‌లు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొని వచ్చారని కార్మికవర్గం మే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుకు పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిషోర్, వెంకటయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ జాన్, రైస్ మిల్లు కార్మికులు మనోహర్, విజయుడు, తదితరులు పాల్గొన్నారు.




**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై కార్మిక వర్గాలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. గురువారం పత్తికొండ పట్టణంలోని మేడే సందర్భంగా పలుచోట్ల సీఐటీయు జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సీఐటీయు మండల కార్యదర్శి గోపాల్, మండల ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచ కార్మిక వర్గం చరిత్రను 1886 అమెరికాలోని చికాగో కార్మిక తిరుగుబాటు విప్లవం ఏర్పడిందని, చికాగో వీరులే ఏంజెల్ లింగన్, పార్సెన్స్, విప్లవ వీరులను అణిచివేయాలని పెట్టుబడుదారులు కుట్ర పన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, భుజులు హమాలీ యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఏపి రైతుసంఘం నాయకులు రంగారెడ్డి, సీఐటీయు మండల అధ్యక్షులు దస్తగిరి, సురేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్,, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.




**పత్తికొండ, మేజర్ న్యూస్ :** కార్మిక చట్టాల పరిరక్షణకు ఉధ్యమాలు చేపడుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య, ఏఐటీయుసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్యలు పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు భారీ కార్మిక ప్రదర్శన చేపట్టారు. సీపీఐ కార్యాలయం ఏఐటీయుసీ పతాకాన్ని అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నభీ రసూల్, రాజాసాహెబ్, కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, ఏఐటీయుసీ నాయకులు మాదన్న, రాజప్ప, గుండుబాష, తదితరులు పాల్గొన్నారు.

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరి మండలంలోని కైరుప్పల గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా ఏఐటీయుసీ




ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం హమాలీ సంఘం అద్యక్షులు హనుమంతు అధ్యక్షతన జరిగింది. ఆస్పరి పట్టణం నందు స్థానిక బస్టాండు, అంబేద్కర్‌సర్కిల్ వద్ద ఉన్న ఏఐటీయుసీ జెండాపోలుకు సీపీఐ జిల్లాసమితి సభ్యులు నాగేంద్రయ్య, ఏఐటీయుసీ తాలుక అధ్యక్షులు కృష్ణమూర్తి, సీఐటీయు మండల కార్యదర్శి రామాంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, రంగ స్వామిలు జెండా ఆవిష్కరణ చేశారు. కైరుప్పుల గ్రామంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, శీను, ఏఐటీయుసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, 1886 మే 1న పాలకవర్గాల దమణ కాండాలో చికాగో నగరం అమెరికా దేశంలో కార్మిక వర్గం రక్తం చిందించిందన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు లేబర్‌కోడ్‌లుగా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికులకు ఏనిమిది గంటలు పనిచేసే విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ, సీఐటీ యు నాయకులు మధురెడ్డి, రంగస్వామి, చంద్రశేఖర్, హమాలీ సంఘం కార్యదర్శి జైపాల్, హమాలీ సంఘం నాయకులు పాండు, గోవిందు, బన్ని, గోపాల్, కృష్ణ, వీరశేఖర్, రంగస్వామి, మద్దిలేటి, రవి బజారి, తాయన్న, శ్రీరాములు, పరమేష్, రాముడు, ఆంజనేయ, చాకలి శ్రీనివాసులు, రామకృష్ణ, రామాంజిని, పాల్గొన్నారు.




**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పోరేషన్ హమాలీల జెండా కట్ట దగ్గర గురువారం మే డేను పురస్కరించుకొని ఏఐటియుసి నాయకులు సొంటి లక్ష్మినారాయణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డోన్ మండల హమాలీలు పాల్గొన్నారు.




**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయం గురువారం మే డే సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు సుబ్బరాయుడు, ప్యాపిలి మండల అధ్యక్షుడు రమేష్‌నాయుడులు యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నాయకులు సాధించిన కరువు భత్యం, కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు ఇవ్వవలసిన కరువు భత్యాన్ని, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగం కన్వీనర్ సంజీవరాయుడు, సీనియర్ నాయకలు లతీఫ్, సుమన్, ప్రసాద్, రామాంజినేయులు, శ్రీనివాస్‌రెడ్డి, బాలరంగారెడ్డి, రామ్మూర్తి, అంజనప్ప, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని బురగబట్టి వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా ఒకటవ తారీఖునే 4000 పింఛన్ను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనన్నారు. గత ప్రభుత్వంలో రైతులు కావచ్చు, ఉద్యోగస్తులు కావచ్చు, నిరుద్యోగులు కావచ్చు ప్రతి ఒక్కరూ చాలా ఇబ్బందులకు గురయ్యారు గత ప్రభుత్వం లాగా కాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికి సేవలందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. వైసిపి పాలనలో రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని విధంగా ఉన్న సమయంలో ఎన్డీఏ కూటమి



పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండవ తేదీ ప్రధానమంత్రి మోడీ అమరావతికి వస్తున్నారని, అమరావతిని అభివృద్ధి చేసేందుకు కేంద్రమే వస్తోందంటే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వం మీరే అర్థం చేసుకోవాలన్నారు. నిన్న మీడియాతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం చూశానని గోడ పడిపోతే అధికారులను, కలెక్టర్లను, సంబంధిత అధికారులను అడగాలి కానీ చంద్రబాబు నాయుడు ఏదో తప్పు చేశారంటూ మాట్లాడం ఏంటి అని ఆమె ప్రశ్నించారు. విశాఖలో గ్యాస్ పేలి చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు ఇచ్చానని జగన్మోహన్ రెడ్డి అంటున్నారని కనీసం ఆరోజు వారిని పట్టించుకునే నాధుడే లేకపోతే టిడిపి వాళ్ళు వెళ్తున్నారని తెలుసు కొని పోలీస్ డిపార్ట్మెంట్ తో వాళ్లను ఆపిన వైనం గురు లేదా అని అన్నారు. కౌన్సిలర్ భారతి, మున్సిపల్ కమిష నర్ కిషోర్ బాబు, నాయకులు రామాచారిలు పాల్గొన్నారు.

# ఆటాడుకుందాం రండి

- శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి
- శాప్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల కల్పన





బ్యాడ్మింటన్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు(ఫైల్) డిఎస్డిఓ భూపతిరావు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేసుకోకుండ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తూ అనుమతులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఆర్చరీ, రైఫిల్ షూటింగ్, అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్, బాక్సింగ్ వంటి క్రీడా అంశాలకు ప్రత్యేకంగా శిక్షకులను నియమించి క్రీడామెళకువలు నేర్పించేందుకు సిద్దమయ్యారు. నేటి నుండి మే 31వ తేదీ వరకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆద్వర్యంలో ఉదయం 6నుండి 8గంటల వరకు సాయంత్రం 4 నుండి 8గంటల వరకు శిక్షణ ఇస్తారు. వేసవి శిబిరాల నిర్వహణ కోసం ప్రతి క్యాంపుకు రూ.7వేల మొత్తాన్ని అందచేయనున్నారు. అందులో రూ.5వేలు పరికరాల కోసం రూ.1500లు శిక్షకుడికి గౌరవ వేతనం రూ.500 మిసిలీనియర్స్ ఖర్చులుగా నియమించారు.

**ప్రతి క్యాంపుపై పర్యవేక్షణ ఉంటుంది : డిఎస్డిఓ భూపతిరావు**

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆద్వర్యంలో నిర్వహించే వేసవి క్రీడాశిక్షణ శిబిరాలపై క్రీడా సంస్థ అధికారుల నుంచి నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని డిఎస్డిఓ భూపతిరావు తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విద్యార్థులు హాజరు వేయాలని, శిక్షణనిచ్చే ఫోటోలను వాట్సప్ గ్రూపులో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. దాతల సహాయంతో శిబిరాలకు హాజరయ్యే క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని అందచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. క్రీడా ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని అన్నారు.

# డిగ్రీ కళాశాలను ఉర్దూ యూనివర్సిటీకి కేటాయిస్తే ఉద్యమాలు

## - భజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ సాయిరాం

**కర్నూలు కల్చరల్, మేజర్న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని ఉర్దూ యూనివర్సిటీకి కేటాయిస్తే తీవ్ర ఉద్యమాలు తప్పవని భజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి సాయిరాం, నాయకులు శివసాయినాథ్, గుజరాతీ సురేష్లు హెచ్చరించారు. ఉన్నత విద్యాశాఖ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం కళాశాల భవనం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం దాతలు స్థలం దానం చేశారని, ప్రభుత్వ సహకారంతో కర్నూలు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఏర్పాటైన ఈ కళాశాల భవనాన్ని ఇతర సంస్థలకు కేటాయించడం అన్యాయమన్నారు. కళాశాల ఇప్పటికే గదుల కొరతతో ఇబ్బందులు పడుతోందని, కేంద్రం నిధులతో కొత్తగా నిర్మించిన భవనం కూడా పూర్తిగి తగిన వసతులు కలిగి లేదన్నారు. సైన్స్ కోర్సులకు అవసరమైన ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలంటే ప్రస్తుత భవనం అవసరమన్నారు. ఉర్దూ యూనివర్సిటీ ప్రస్తుతం పనిచేస్తున్న అద్దె భవనం నవంబరు




నిరసన చేస్తున్న భజరంగ్ దళ్ నాయకులు

2026వరకు లీజులో ఉందని అంతవరకు అక్కడే కొనసాగించడం సమంజసమన్నారు. ఈలోగ ఓర్వకల్లు వద్దనున్న 150ఎకరాల స్థలంలో సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నేతలు తేజ, జయప్రకాష్ సింగ్, ఉపేంద్ర నాయక్, నవీన్, మణికంఠ, సంగు రాంబాబు, అర్జున్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రుని చిత్రంతో చిత్రలేఖనంలో విద్యార్థిని

**మంత్రాలయం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రముఖ అధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి చిత్రాన్ని పెన్సిల్తో వేసి చిత్రలేఖనంలో ముకుంద ప్రీయ అనే విద్యార్థిని తన ప్రతిభను చూపింది. స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన సుజిత మల్లికార్జున కూతురు ముకుంద ప్రియ శ్రీ వైష్ణవి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకొని 9వ తరగతిలోకి అడుగు పెడుతోంది. గతంలో కూడ సుద్దముక్కతో




రాకేట్ను వేసి సూక్ష్మ కళాకారిణి ప్రతిభ చూపిన ముకుందు ప్రియ వేసవి సెలవులు ఉండడంతో చిత్రలేఖనంపై దృష్టి సారించింది. అందులోభాగంగానే రాఘవేంద్ర స్వామి బాలకృష్ణుని మూర్తిని ముఖానికి హత్తుకునే విధంగా బృందావనంతోపాటు చిత్రం వేసిన రూపం. శివుడు, ఆంజనేయస్వామి రూపాలను వేసిన చిత్రాలు సోషల్ మీడియాలో హల్చల్ అవుతోంది. విద్యార్థినీ ప్రతిభను చూసి శభాష్ అంటున్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి

## - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో పాణ్యం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 37వ వార్డు ఆదిత్యనగర్లో రూ.46 లక్షలతో సిసిరోడ్డు, 34వ వార్డు గీతానగర్ జమ్మిచెట్టు నందు రూ.10 లక్షల నిధులతో చేపట్టే సిసిరోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, అర్బన్ వార్డు ముఖ్య నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత

# క్యూఆర్ కోడ్ పై పేషెంట్లకు అవగాహన

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** కర్నూ లు ప్రభుత్వ సర్వజన వైద్యశా లలో క్యూఆర్ కోడ్పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువా రం ఆయన మాట్లాడుతూ వైద్యశాల విభాగాలైన మెయిన్ ఓపి కౌంటర్, ఎంసిహెచ్ పీడియాట్రిక్, ఫిజియోథెర పీ, సుశ్రుత భవన్ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించి వైద్య సేవల గురించి పేషెంట్లకు అవగాహన కల్పిస్తూ వారి అభిప్రాయాన్ని స్మార్ట్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ఎంటర్ చేసి వారు ఇస్తున్న వైద్య సేవలు మరియు అభిప్రాయాలు నమోదయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని పలు ఓపి, ఐపి విభాగాలకు వచ్చే పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్లో నమోదు చేసుకునే విధంగా పేషెంట్లకు అవగాహన ఇవ్వాలని డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందికి ఆదేశించారు. సుశ్రుత్ భవన్, సర్జికల్ విభాగంలోని ఆపరేషన్ థియేటర్ నందు పర్యటించి యూనిట్ వైస్గా ఎన్నెన్ని సర్జరీలు చేస్తున్నారనే దానిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అడ్మినిస్ట్రేటర్స్ డా. శివబాల నగాంజన్, డా. కిరణ్ కుమార్, డా. సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పేషెంట్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# ప్రజలకు నీటికొరత రాకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గిత్త

## రూ.43 లక్షల ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని 80-బన్నూరు గ్రామంలో జలజీవ న్ మిషన్ కింద 40 వేల లీటర్ల కెపాసిటీ కలిగిన ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య గురువారం భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏ గ్రామంలో కూడా నీటి కొరత లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంక్ల నిర్మాణం, అవసరమైన చోట బోర్లు వేయించి ప్రజలకు ప్రతి ఇంటికి కుళాయి నిర్మాణం చేపట్టి తాగునీటి సరఫరా చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయమని, ఆదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ రోజు 80-బన్నూరు గ్రామంలో రూ.43.10 లక్షలతో 40 వేల లీటర్ల కెపాసిటీతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వీటిని పూర్తిచేసి గ్రామానికి నీటి సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నాగేంద్రబాబు, టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, బీసీ కమిటీ చైర్మన్ పరమేశ్వరరెడ్డి, అశోక్రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, శేఖర్గౌడ్, నారాయణరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ రవికాంత్, సుధాకర్, రవి యాదవ్, లక్ష్మన్న గౌడ్, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, హుసేనయ్య, సలాం, మాజీ సర్పంచ్ నాగరత్నం, స్వాములు, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, పీఆర్ఏఈ బషీర్ అహమ్మద్, ఏపీవో రేష్మ, ఏపీఎం అంబమ్మ, ఏఈ నాగేంద్ర,సీసీ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.



ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

(గత సంచిక తరువాయి....)

- గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలకు రూ. 972 మరియు పట్టణ ప్రాంతాల్లో రూ. 1407 అనగా గ్రామీణ ప్రాంతాల్లో తలసరి రోజుకు రూ. 32, పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ. 47.
- అనగా గ్రామాల్లో రూ. 32, మరియు నగరాల్లో రోజుకు రూ. 47 కంటే తక్కువ ఖర్చు చేసే వ్యక్తులు పేదలుగా పరిగణించబడతారు.
- 2011-12లో భారతదేశంలో పేదల సంఖ్య 29.5% ఉంది. అంటే ప్రతి పది మందిలో ముగ్గురు పేదలున్నారని రంగరాజన్ నేతృత్వంలోని కమిటీ పేర్కొంది.
- 2009-10లో పేదరికం 38.2% ఉండగా 2011-12లో 29.5% తగ్గింది.
- 2009-10లో పేదరికం 29.8% ఉండగా, 2011-12లో 21.9% తగ్గిందని అంచనా వేసిన టెండూల్కర్ నివేదికకు ఇది భిన్నంగా ఉంది.
- రంగరాజన్ కమిటీ గ్రామాల్లో పేదరికం 30.9%, పట్టణాల్లో 26.4%గా దేశం మొత్తం మీద 29.5%గా పేర్కొంది.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరికం 13.7%, గ్రామీణ పేదరికం 12.7%గా, పట్టణ పేదరికం 15.6%గా రంగరాజన్ కమిటీ పేర్కొంది.
- ఈ కమిటీ ప్రకారం పేదరికం ఎక్కువగా ఉన్న మొదటి ఐదు రాష్ట్రాలు
  1. ఛత్తీస్‌ఘడ్ 47.9%
  2. మణిపూర్ 46.7%
  3. ఒడిశా 45.9%
  4. మధ్యప్రదేశ్ 44.3%
  5. జార్ఖండ్ 42.4%
- గోవా 6.3%, హిమాచల్ ప్రదేశ్ 10.9%లు తక్కువ పేదరికం గల రాష్ట్రాలుగా రంగరాజన్ కమిటీ పేర్కొంది.
- జనాభాలో 73.4%మంది పేదవారు నగరాల్లో ఉన్నట్లు కమిటీ పేర్కొంది.
- దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లా ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్‌కాగా తెలంగాణలో మహబూబ్‌నగర్‌ను పేద జిల్లాగా ఈ కమిటీ పేర్కొంది.
- సురేష్ టెండూల్కర్ కమిటి సూచించిన ప్రకారం ఛత్తీస్‌ఘడ్ (39.9%), జార్ఖండ్ (36.9%)లు అత్యంత పేద రాష్ట్రాలు కాగా, గోవా (5.09%), కేరళ (7.05%)లు తక్కువ పేదరికం ఉన్న రాష్ట్రాలుగా పేర్కొనబడ్డాయి.
- దాద్రానగర్ హవేలీ (89.3%) ఎక్కువ పేదరికం ఉన్న కేంద్రపాలిత ప్రాంతం కాగా, అండమాన్ నికోబార్ దీవులు (1%) తక్కువ పేదరికం ఉన్న కేంద్రపాలిత ప్రాంతంగా పేర్కొనడింది.

**అరవింద్ పనగరియా కమిటీ :**

- పేదరికాన్ని అంచనా వేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం మార్చి 16, 2015లో ప్రొఫెసర్ అరవింద్ పనగరియా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. వివేక్ దెబ్రాయ్, సుర్జీత్‌బల్లా, రతిన్ రాయ్, అనంత్ మొదలైన వారు ఈ కమిటీలో సభ్యులు.
- దారిద్ర్యరేఖకు నాలుగు ఎంపికలను వివరించింది. వాటిలో టెండూల్కర్ దారిద్ర్యరేఖతో కొనసాగడం, రంగరాజన్ దారిద్ర్యరేఖను అంగీకరించడం మరియు దిగువ 30% జనాభా పురోగతిని ట్రాక్ చేయడం వంటి అంశాలను సూచించింది.
- పట్టణ ప్రాంతాల్లో రోజువారీ వినియోగం రూ. 3.33 మరియు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 27.20 దాటిన వ్యక్తులు పేదలుగా పరిగణించబడరని ఈ కమిటీ పేర్కొంది.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. జైల్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ను మొదట ఎవరు ప్రవేశపెట్టారు?**
ఎ. మహాత్మాగాంధీ బి. జవహర్‌లాల్ నెహ్రూ
సి. దాదాబాయ్ నౌరోజీ డి. మహలనోబిస్
జవాబు : సి

**2. నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఏ సంవత్సరంలో ప్రారంభమైనది?**
ఎ. 2002 బి. 2003
సి. 2004 డి. 2021

**3. పేదరిక స్థాయిని కొలవడానికి కింది వాటిలో ఏది తోడ్పడుతుంది?**
ఎ. సేన్ ఇండెక్స్
బి. హెడ్ కౌంట్ నిష్పత్తి
సి. పేదరిక అంతర సూచిక డి. పైవన్నీ
జవాబు : డి

**4. 2011-12లో భారతదేశంలోని ఏ రాష్ట్రంలో పేదరికపు రేటు ఎక్కువగా ఉంది?**
ఎ. ఒడిశా బి. మధ్యప్రదేశ్
సి. బీహార్ డి. సిక్కిం
జవాబు : ఎ

**5. ఆర్థికవేత్తలు సాధారణంగా పేదవారిని దేని ఆధారంగా గుర్తిస్తారు?**
ఎ.వ్యయం బి. ఆదాయం
సి. జీవన ప్రమాణం డి. వృత్తి
జవాబు : డి

**6. మనదేశంలో పేదరికానికి ప్రధానకారణం ఈ క్రింది వానిలో**
ఎ. అవస్థాపన సదుపాయాల కొరత
బి. తక్కువస్థాయి మూలధనం
సి. అధిక జనాభా ఒత్తిడి డి. పైవన్నీ
జవాబు : డి




**7. ఈ క్రింది వానిలో ఏ కమిటీ ప్రత్యేకంగా తలసరి వినియోగ వ్యయం ఆధారంగా దారిద్ర్యరేఖను సిఫార్సు చేసినది?**
ఎ. సురేష్ టెండూల్కర్ కమిటి
బి. లక్డావాలా కమిటి
సి. రంగరాజన్ కమిటి డి. అలగ్ కమిటి
జవాబు : బి

**8. భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి ఈ క్రింది వాటిలో ఏ కమిటీకి సంబంధం లేదు?**
ఎ. అలగ్ కమిటి
బి. రంగరాజన్ కమిటి
సి. అశోక్ మెహతా కమిటి
డి. లక్డావాలా కమిటి
జవాబు : సి

**9. ఏ కమిటి సిఫార్సులపై ఆధారపడి నాబార్డ్ స్థాపించబడినది?**
ఎ. ఎమ్ఎల్ దంత్వాలా కమిటి
బి. సి. రంగరాజన్ కమిటి
సి. బి. శివరామన్ కమిటి
డి. అశోక్ మెహతా కమిటి
జవాబు : సి

**10. ఏ కమిటి సిఫార్సులపై ఆధారపడి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు స్థాపించబడినాయి?**
ఎ. నరసింహ కమిటి బి. కేల్కర్ కమిటి
సి. రేఖీ కమిటి డి. దేశాయ్ కమిటి
జవాబు : ఎ

**11. అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న వారిలో ఎక్కువమంది ఈ క్రింది ప్రాంతం నుండి ఉన్నారు?**
ఎ. లాటిన్ అమెరికా మరియు కరేబియన్
బి. యూరప్ మరియు తూర్పు ఆసియా
సి. సబ్ సహారా ఆఫ్రికా డి. పైవన్నీ
జవాబు : సి

**12. 1993లో ఐక్యరాజ్యసమితి ఏ రోజును అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంగా ప్రకటించింది?**
ఎ. జనవరి 17 బి. ఫిబ్రవరి 17
సి. అక్టోబరు 17 డి. నవంబరు 17
జవాబు : సి

**13. ప్రస్తుత కాలములో భారతదేశ పేదరిక జనాభా శాతం?**
ఎ. తగ్గుతున్నది బి. పెరుగుతున్నది
సి. స్థిరంగా ఉంది
డి. క్షీణిస్తున్న రేటులో పెరుగుతున్నది.
జవాబు : ఎ

**14. ఆదాయం స్థిరంగా ఉండేందుకు పి-ఇండెక్స్ అను భావనను ప్రతిపాదించినవారు?**
ఎ. బర్డన్ బి. పి.డి. ఓఝా
సి. బి.ఎస్. మిన్హాస్ డి. అమర్త్యసేన్
జవాబు : డి

**15. ఈ క్రింది వాటిలో ఏ కమిటీ ప్రత్యేకంగా పోషకాహార అవసరాల ఆధారంగా దారిద్ర్యరేఖను సిఫారసు చేసింది?**
ఎ. సురేష్ టెండూల్కర్ కమిటి
బి. రంగరాజన్ కమిటి సి. అలగ్ కమిటి
డి. లక్డావాలా కమిటి
జవాబు : సి

**16. భారతదేశంలో దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి ఏ కమిటి సిఫార్సులు అనుసరించబడుతున్నాయి?**
ఎ. కేల్కర్ కమిటి
బి. టెండూల్కర్ కమిటి
సి. లక్డావాలా కమిటి
డి. నేషనల్ ప్లానింగ్ కమిటి
జవాబు : సి

**17. భారత ప్రభుత్వం జాతీయ ఆదాయ కమిటిని ఏ సంవత్సరంలో నియమించినది?**
ఎ. 1949 బి. 1951
సి. 1956 డి. 1961
జవాబు : ఎ

**18. సురేష్ టెండూల్కర్ కమిటి ప్రకారము 2009లో దేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న గ్రామీణ ప్రాంతాల ప్రజల నెలసరి తలసరి ఆదాయం ఎంతగా నిర్ణయించబడినది?**
ఎ. 672.80 బి. రూ. 633.80
సి. రూ.643.80 డి. రూ.816

- జవాబు : ఎ
- వివరణ : సురేష్ టెండూల్కర్ కమిటి ఇదివరకు ఉన్న కమిటీలు ఉపయోగించిన యూనివర్సల్ రిఫరెన్స్ పీరియడ్‌కు భిన్నంగా మిక్స్‌డ్ రిఫరెన్స్ పీరియడ్‌ను ఉపయోగించినది.
- ఈ పద్ధతిని ఉపయోగించి దారిద్ర్యరేఖను నిర్వచించినది. దీనిప్రకారము 2004-05 నుండి గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలకు 446.68 రూపాయలు పట్టణ ప్రాంతాల్లో రూ. 578.80.
  2009-10లో గ్రామీణ ప్రాంతాల్లో రూ.672.80గా, పట్టణ ప్రాంతాల్లో రూ.859.60గా ఉంది.
  2010-11లో గ్రామీణ ప్రాంతాల్లో రూ.816, పట్టణ ప్రాంతాల్లో రూ.1000/-గా ఉంది.

**19. జవహర్ రోజ్‌గార్ యోజన అనునది**
ఎ. పేదరికపు నిర్మూలన కార్యక్రమం
బి. పర్యావరణ సంరక్షణ కార్యక్రమం
సి. పట్టణాల్లో గృహవసతి కార్యక్రమం
డి. ప్రాంతీయాభివృద్ధి కార్యక్రమం
జవాబు : ఎ

**20. భారతదేశంలో జాతీయ సామాజిక సహాయ పథకంను స్థాపించిన సంవత్సరం**
ఎ. 1984 బి. 1994
సి. 2004 డి. 1999
జవాబు : ఎ

**21. దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి ఆహారంలోని కేలరీల (శక్తి)ని ఆధారంగా చేసుకున్నవారు**
ఎ. అమర్త్యసేన్ బి.దండేకర్ మరియు రథ్
సి. జె.కె. మెహతా డి.టి.ఎస్. శ్రీనివాసన్
జవాబు : బి

**22. పేదరిక రేఖకు దిగువున అధిక శాతం పేదలున్న రాష్ట్రం ఈ క్రింది వానిలో**
ఎ. గుజరాత్ బి. హర్యానా
సి. పంజాబ్ డి. బీహార్
జవాబు : డి

**23. భారతదేశంలో పేదవారి సామాజిక భద్రతకు సంబంధించిన పథకం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. జనశ్రీ భీమా యోజన
బి. అంత్యోదయ యోజన
సి. భీమా గ్రామీణ యోజన
డి. పిఎమ్ కౌశల్ వికాస యోజన
జవాబు : బి

**24. మనదేశంలో పేదరిక నిర్మూలన వ్యూహంలో ఈ క్రింది ఏ అంశం ప్రాధాన్యతను సంతరించుకుంది?**
ఎ. ఉపాధి మరియు ఆదాయాల కల్పన
బి. తలసరి ఆదాయ వృద్ధిరేటు
సి. ఆదాయ పునఃపంపిణీ డి. సమ్మిళిత వృద్ధి
జవాబు : ఎ

**25. గిని సూచికకు సంబంధించి సరైన అంశం**
ఎ.దీనిని ఇటలీ దేశస్థుడు గిని 1905లో ప్రవేశపెట్టాడు
బి.ఈ సూచి ఆధారంగా లారెంజ్ వక్రరేఖ నిర్మించబడినది.
సి. గిని సూచి విలువ 0-1మధ్య ఉంటుంది.
డి.గిని సూచి 1 అయితే (ఎక్కువ ఉంటే) ఆదాయ అసమానతలు అధికం
ఇ. పైవన్నీ
జవాబు : ఇ



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## ఇంటింటికి పెన్షన్‌లో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్



**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కడుమూరు గ్రామంలో ఇంటింటికి పెన్షన్ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి పెన్షన్ కార్యక్రమం అనంతరం గ్రామంలోని ఇళ్ల లబ్ధిదారులను ఇంటికి వెళ్లి త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించాడు.మండల కేంద్రంలోని మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి పింఛన్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం భారీ ఎత్తున చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్‌ని చంద్రబాబు నాయుడు 2000 చేశారు. జగన్ వంతులవారీగా ఐదు సంవత్సరాల్లో పెంచుకుంటూ 3000 చేశారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం 4000 చేసింది. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం. ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం అన్నారు. ఎంపీడీవో దశరథరామయ్య పిఎస్ కళ్యాణ్ సింగ్ సచివాలయ సిబ్బంది,గ్రామనాయకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆసరాగా పెన్షన్

**23వ వార్డులో పింఛన్లు పంపిణీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక పింఛన్ నగదు పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని 23వ వార్డు ఇంచార్జి సోమల గూడూర్ బాషా, టీడీపీ చేనేత నాయకులు బుగిడె నాగరాజులు పేర్కొన్నారు.ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వారు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక పింఛన్లు నగదు పెంపొందించి కుటుంబాలకు భరోసా కల్పించిన ఏకైక వ్యక్తి సీఎం నారా చంద్రబాబునాయుడుఅని పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభాలు ఎన్ని ఎదురైన క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీన ప్రతినెల ఇంటి వద్దకు పింఛన్ల పంపిణీ చేస్తున్నారన్నారు. వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



23వ వార్డులో పింఛన్ పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

## 90-శాతం పెన్షన్ పంపిణీ పూర్తి



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలో 90 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేశామని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాములపాడు చెలిమిళ్ళ గ్రామాలలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో 5668 పింఛన్లకు గాను 5152 పంపిణీ చేశామని తెలిపారు మిగిలిన వాటిని కూడా త్వరగానే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు

## మతసామరస్యానికి ప్రతీక ఉరుసు మహోత్సవాలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** గ్రామాలలో ఉరుసు మహోత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని ఆళ్ళగడ్డ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు.మండలం లోని గొడెగనూరు గ్రామంలో శ్రీ శ్రీ హజరత్ దస్తగిరి స్వామీ ఉరుసు మహోత్సవంకు గురువారం హాజరయ్యారు.ఉరుసు మహోత్సవానికి హాజరైన భూమాకు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దస్తగిరి స్వామీ దర్గా వద్దకు ఊరేగింపుగా వెళ్ళి ఆయన ప్రత్యేక పాతేఃహాలు చేసారు.టిడిపి నాయకులు శేఖర్‌రెడ్డి,సూర్యనారాయణ,జేసీబి ప్రతాప్‌రెడ్డి,రామసుబ్బయ్య,ప్రమోద్ పాల్గొన్నారు.



ప్రత్యేక పాతేఃహాలు చేస్తున్న భూమా

## ప్రధానమంత్రి సభకు బయలుదేరిన టిడిపి నాయకులు



**తుగ్గలి,మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవాడకు వస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడకు వెళ్లే బస్సులను మండల తహసిల్దార్ రమాదేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు గురువారం సాయంత్రం ఆర్టీసీ బస్సులను తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాలనాయుడు మాట్లాడుతూ దేశ ప్రధాని విజయవాడకు రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మండల కేంద్రానికి ప్రభుత్వ బస్సులను నియమించడం జరిగిందన్నారు. దీంతో నాయకులు, కార్యకర్తలు కార్యక్రమం విజయవాడకు బయలుదేరడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు పల్లె వెంకటేశు, సత్య ప్రకాష్,చంద్రశేఖర్ యాదవ్,కృష్ణయ్య, తిమ్మప్ప, వివిధ కార గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో 139వ మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి వివిధ స్థూపాల దగ్గర ఏఐటీయూసీ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు.ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర స్థూపానికి సీనియర్ నాయకుడు హరిప్రసాద్ జండావిస్కరణ అనంతరం పాత బస్టాండ్ ఆటో యూనియన్ స్థూపం దగ్గర అంగన్వాడి వర్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జై. లలితమ్మ ,జి నాగమద్దయ్య సంయుక్తంగా 139 వ మేడే సందర్భంగా కేక్ కట్ చేశారు. చిన్న వ్యాపారస్తుల సంఘం స్థూపం దగ్గర అంగన్వాడి వర్కర్ టీచర్ వరలక్ష్మి జెండా ఆవిష్కరించారు. మినీ ఆటో స్టాండ్ స్తూపం దగ్గర కె.రామాంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. రత్నపల్లి ఆటో స్టాండ్ స్థూపం దగ్గర సీనియర్ నాయకుడు హరి ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.అదే విధంగా కొత్త బస్టాండ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం స్తూపం ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి. మాధవస్వామి జెండా ఆవిష్కరణ చేసినాడు.ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు మేడేను వెల్దుర్తిలో ఘనంగా జయప్రదం చేసినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎన్ .గిరి, సిపిఐ పట్టణ కార్యదర్శి అంగన్వాడి టీచర్స్ ఈదమ్మ , ఎఫ్సీబా. ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కోకిల నాగరాజు అనిల్, చిన్నమాదులు, రామాంజనేయులు, కేశాలు ,సుధాకర్ ,రాము,రాఘవేంద్ర ,కర్ణాకర్ ,లక్ష్మన్న గౌడ్ ,భాష ,వెల్దుర్తి ఆటో స్టాండ్ లద్దగిరి రత్నపల్లె పుల్లగుమ్మి బోయిన్పల్లి నర్సాపురం చెరకలపాడు క్రిష్ణగిరి బొమ్మిరెడ్డి పల్లె వివిధ స్టాండ్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.



## హిందూ దేవాలయాలకు భక్తులు వెళ్లాలంటే భయపడుతున్నారు

**సనాతన ధర్మ రక్షకుడు పవన్ కళ్యాణ్ హిందూ దేవాలయాల్లో జరిగే అక్రమాలపై దృష్టి సారించాలి**



మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చాక హిందూ దేవాలయాలకు భక్తులు వెళ్లాలంటేనేభయపడే పరిస్థితిలో నెలకొని ఉన్నాయని తాలూకా వైకాపా నాయకులు భూమకిషోర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింహాచలంలో దైవదర్శనం కోసం వెళ్తున్న భక్తులపై గోడకూలి మరణించారని, ఆ ఘటనలో ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వ హయంలో విశాఖపట్నంలో జరిగిన ఘటనలో బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కోటి రూపాయలు మా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ మాత్రం బాధితులను ఆదుకోవడంలో విఫలమైందన్నారు. హిందూ ధర్మానికి సనాతన ధర్మ రక్షకుడుఅని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ హిందూ దేవాలయాల్లో జరుగుతున్న ఘటనలపై మౌనం విడాలన్నారు. 2014లో తెదేపా ప్రభుత్వ హయాంలో కృష్ణా పుష్కరాల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన షూటింగ్ కోసం తొక్కిసలాట జరగడంతో భక్తులు మరణించారని ఇప్పుడు తిరిగి సింహాచలంలో నాసిరకం గోడ నిర్మాణంతో గోడకూలి భక్తులు మరణించారన్నారు. ఆళ్లగడ్డ విషయానికి వస్తే అహోబిల పుణ్యక్షేత్రంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. 20 సంవత్సరాల నుండి నిర్మించుకున్న అన్న సత్రాలకు విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కట్ చేస్తున్నారని ఏమని అడిగితే ఎమ్మెల్యే భర్తతో మాట్లాడుకుని రావాలని వీఆర్వోలు, విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. పెండింగ్ లేకుండా బిల్లులు కడుతున్నప్పటికీ కనెక్షన్లు తొలగించడం ఏంటని ప్రశ్నించారు. అహోబిలంలో జరిగే అక్రమాలపై ఎంపీ బైరెడ్డి శబరి, ఇరువురు మంత్రులు దృష్టి సారించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అవసరమైతే వారి వద్దకు వెళ్లి వినతిపత్రం సమర్పిస్తామన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**:- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి**





అవగాహన కల్పిస్తున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కార్మికులు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. జిల్లా జడ్జి, అధ్యక్షులు జి కబర్ధి ఆదేశాల మేరకు గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే ఉత్సవాలను న్యాయ సేవా సదన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్‌లు మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఎన్ఏఎల్ఎస్ఏ (అసంఘటిత రంగంలో కార్మికులకు న్యాయ సేవలు) పథకం, 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను గురించి అవగాహన కల్పించామని వీటి ద్వారా మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులందరు ఈ-శ్రమ్ కార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, కేశన్న, ప్రసాద్, దుకాణ కార్మికులు, హమాలీ, బిల్డింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలిన తెలుగు తమ్ముళ్లు

**● మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో 150 మంది పయనం**

**ఆదోనిటౌన్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ సభకు ఆదోని నుంచి తెలుగు తమ్ముళ్లు పయనమయ్యారు. గురువారం ఆదోని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కార్యకర్తలు రెండు బస్సులలో బయలుదేరారు. ఆదోని ఎమ్మార్వో శివరాముడు, కర్నూలు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరిలతో కలిసి జెండా ఊపి బస్సులను అమరావతికి సాగనంపారు. రాష్ట్ర పురోగాభివృద్ధికి అదేవిధంగా అమరావతి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మీనాక్షినాయుడుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాస్ ఆచారి, మధిరె వీరేష్, వాల్మీకి వెంకటేష్,షణ్ముఖ,టిడిపినాయకురాలుఅంజలి,బల్లేకల్లు రామదాసు, దొడ్డనగేరి వీరేంద్ర, నారాయణ, బాలాజీ, శంకర్, నాగరాజ్ తదితరులు రాజధాని అమరావతికి బయలుదేరిన వారిలో ఉన్నారు.





జెండా ఊపి బస్సులను అమరావతికి సాగనంపుతున్న దృశ్యం

## నకిలీ పత్తి విత్తనాలతో మోసపోవద్దు-ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** నకిలీ పత్తి విత్తనాలతో మోసపోవద్దని రైతులకు మండల వ్యవసాయధికారి సూచించారు.మండలంలో మండల వ్యవసాయధికారి మల్లేష్ కుమార్ గురువారం పలు ఫర్టి లైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పత్తి విత్తనాల నమూనాలను సేకరించి ల్యాబ్ టెస్ట్ కోసం తాడేపల్లి గూడెం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపించామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎంమార్పి ధరలకు విక్రంచాలని సూచించారు. ఎంమార్పి ధరలకంటే అధిక ధరలకు విక్రయించినట్లయితే మాకు సమాచారం అందించాలని తెలిపారు.



సూర్య www.suryaa.com



# గిరిజనుల గుడిసెలకు అటవీ శాఖ అధికారులు నిప్పు



న్యాయం చేయాలని కోరుతున్న గిరిజనులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గిరిజనులు గత కొన్ని ఏళ్ళుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పూరి గుడిసెలకు అటవీ శాఖ అధికారులు నిప్పుపెట్టి అంటించిన సంఘటన కొత్తపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని శింగరాజుపల్లె గ్రామ సమీపంలో గంగిరేవు చెరువు సమీపంలో గూడెంకు చెందిన ఈదన్న, సాంబయ్య, చిన్న మూగెన్న, పెద్ద లింగన్న, హుసేనయ్య, శివలు గత 6 ఏళ్ళుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నట్లు తెలిపారు. గత నెల 27వ తేదీన గుడిసెలలో ఎవరూ లేని సమయంలో అటవీ శాఖ అధికారులు వచ్చి తమ గుడిసెలను కారణం చెప్పకుండా నిప్పుపెట్టి తగలబెట్టారని వాపోయారు. గుడిసెల సమీపంలో ఉన్న మేకల ఎరువులను కూడా అటవీ శాఖ అధికారులు దౌర్జన్యంగా ఎత్తుకుపోయినట్లు వారు వాపోయారు. మేకలను మేపుకుంటూ, పంటలను సాగు చేసుకుంటూ జీవనం చేసుకుంటున్న మాపై అధికారులు కక్షకట్టి దౌర్జన్యంగా ఎందుకు ఇలా తగలబెట్టుతున్నారని వారు ప్రశ్నించారు. గుడిసెలతో పాటు పంట సాగు చేసుకొని పెంచిన మామిడి చెట్లను కూడా కాల్చి వేశారని కన్నీంటి పర్యంతమయ్యారు. గుడిసెల్లో ఉండే మంచాలు, దుస్తులు, రగ్గులు, బొంతలు, వంట సామాగ్రి బూడిదైనట్లు తెలిపారు. అటవి తప్ప తమకు ఏ ఆధారం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా అటవీ శాఖకు సంబంధించిన ఉన్నత అధికారులు దృష్టి సారించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

# జిల్లాలో రూ.103.70 కోట్ల పింఛన్ల పంపిణీ

## - కలెక్టర్ రంజిత్ బాషా



**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోని 2,37,828పింఛన్‌దారులకు రూ.103.70కోట్లు పంపిణీ చేసినట్లు కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. గురువారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను కర్నూలు మండలంలోని వెంకయ్యపల్లె గ్రామంలో మాసుంబీ, గౌరమ్మలకు వితంతు, షేక్ జిలేఖ బీకి వృద్ధాప్య, వేమన్నకు వికలాంగ పెన్షన్‌లను కలెక్టర్ రంజిత్ బాషా, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిలు అందచేశారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండ చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జొన్న రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- హమాలీల కొరత నివారిస్తాం
- గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్



రైతులతో మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలను దృష్టిలో పెట్టుకుని జొన్నలకు మద్దతు ధర కల్పించడంతో రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తామని ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలోని సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీలో అధికారులు ఎవరు లేకపోవడం విశేషం. మే డే రోజున హమాలీలు వచ్చి అధికారులు లేకపోవడం గమనార్హం. ఈసందర్భంగా తులసిరెడ్డి మాట్లాడు తూ ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకుని జొన్నలకు మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నంద్యాల, గోస్పాడు, పాణ్యం, గడివేముల తదితర ప్రాంతాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలతో జొన్నలు తీసుకుని వస్తున్నారని అన్నారు. అధిక సంఖ్యలో రైతులు రావడంతో హమాలీలు కొరత ఏర్పడిందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ హమీల ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హమాలీలు రైతులను దృష్టిలో పెట్టుకుని మే డే రోజు సైతం పనులు చేస్తున్నారన్నారు.సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు వాహనాల బాడుగకు అధికం అవుతున్నాయని పేర్కొన్నారు. పాణ్యం, గోస్పాడు, గడివేముల తదితర ప్రాంత రైతులు జొన్నలు సోమవారం నుంచి తీసుకుని రావాలని కోరారు. ఈ మూడు రోజుల్లో హమాలీలు ఎక్కువ సంఖ్యలో పెట్టేందుకు కృషి చేస్తామని రైతులు సహకరించాలని కోరారు. రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం అయినా కల్పించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. సెంట్రల్ వేర్‌హౌస్ గోడౌన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం హమాలీ నాయకులతో సమస్య గురించి అడిగితే మా సమస్యలు చెప్పుకోలేని పరిస్థితి ఉందని చెప్పడం విశేషం. అనంతరం జాయింట్ కలెక్టర్ దృష్టికి రైతుల సమస్యలు తీసుకుని వెళ్లారు. ఆయన వెంట పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు : కర్నూలు డీఎస్పీ



ముద్దాయిలను చూపుతున్న కర్నూలు డీఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** హత్య కేసులో 8మంది ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ జె బాబు ప్రసాద్ తెలిపారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ కోడుమూరు సర్కిల్ పూలకుర్తి గ్రామంలో గత నెల 26వ తేదీన బోయ నడిపి రంగడు హత్యకేసులో ముద్దాయిలైన అదే గ్రామానికి చెందిన బోయ మునిస్వామి, బోయ శివ, బోయ పెద్ద బజారి, బోయ రాకేష్, బోయ సురేష్, కల్లపరి నాయుడు, బోయ నాగరాజు, బోయ బంగి తిమ్మప్పలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరి మధ్య గత కొంతకాలంగా గొడవలు ఉండేవని గత నెల 26న బోయ నడిపి రంగడు, సురేష్‌పై ముద్దాయిలు దాడి చేయగా ఆ దాడిలో నడిపి రంగడు తీవ్రంగా గాయపడి కోడుమూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 28న మృతిచెందాడు. మృతుడు బోయ నడిపి రంగడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఈ మేరకు విచారణ చేపట్టి కోడుమూరు సిఐ చిరంజీవి తన సిబ్బందితో గురువారం పులకుర్తి గ్రామ ఊరి బయట గూడూరు రోడ్డులోని స్వచ్ఛ భారత్ షెడ్డు వద్ద ముద్దాయిలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎస్ఐ డివై స్వామి, గూడూరు ఎస్ఐ తిమ్మయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాఘవేంద్రస్వామి సన్నిధిలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి



మెమొంటోతో సత్కరిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి ఎడ్యూరప్ప కర్ణాటక రాష్ట్రం శివ మొగ్గ లోకసభ పార్లమెంట్ సభ్యుడు రాఘవేంద్ర కుటుంబ సమేతంగా మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం సాంప్రదాయాల ప్రకారం మఠం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి ఎంపి ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. అలాగే శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనాన్ని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు వారికి శేష వస్త్రం కప్పి ఫలమం త్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ వెంకటేష్ జోషి, సురేష్ కోనర్ పిఆర్ఓ ఐపి నరసింహ, వ్యాసరాజా ఆచార్, అనంత స్వామి, సిఐ రామాంజులు, ఎస్.ఐ శివాంజులు, తదితరులు పాల్గొన్నారు.

# ముజఫర్ నగర్‌లో ఘనంగా మేడే వేడుకలు




జెండావిష్కరణ చేస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 29వ వార్డు ముజఫర్ నగర్‌లో 139వ మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముజఫర్ నగర్‌లో ఏపిఎస్‌బిసిఎల్ లిక్కర్ గోడౌన్ నందు వైఎస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షులు కె భీమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల వైసిపి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై జెండావిష్కరణ చేశారు. అలాగే లక్ష్మీపురంలో పరిధిలో వైఎస్సార్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ డ్రైవర్స్, హమాలీ యూనియన్ వారు నిర్వహించిన జెండావిష్కరణలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో 28,29వ వార్డు కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి, ఇప్పల నారాయణరెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్‌రెడ్డి, సత్యం రెడ్డి, అయ్యప్ప, బిసి సెల్ అధ్యక్షులు భవాణి, ఏపిఎస్‌బిసిఎల్ హమాలీ యూనియన్ కార్మికులు మల్లికార్జున, వలి, బాషా, రామకృష్ణ, భారత్ గ్యాస్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్లూరుమండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జెండావిష్కరణ చేపట్టారు.

# హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తిని బర్త్ రఫ్ చేయాలి

## - వేధింపులు తాళలేక ఉద్యోగి ఆత్మహత్య యత్నం



ఆత్మహత్యకు పాల్పడ్డ మహేష్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కృష్ణమూర్తిని వెంటనే బర్త్ రఫ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చందు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు ఆసుపత్రిలో ట్రామా కేర్‌లో రెండ్రోజుల క్రితం హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తి వేధింపులు తాళలేక మహేష్ బెస్ట్ కంట్రోల్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్‌ను పరామర్శించారు. మహేష్ ఆత్మహత్యకు కారణమైన హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తి మహేష్‌ను కాకుండ మరికొంత మంది ఉద్యోగులను కూడా వేధిస్తున్నాడని వెంటనే ఇతనిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.